జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761


epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 9-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 478 పేజీలు: 4 వెల : రూ.7

## ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహం

# పగలు తీత.. రాత్రి మూత!

* వార్డెన్ అనురాధ పెట్టిందే ముహూర్తం * విద్యార్థినులకు తరగతులతో పనిలేదు * దసరా సెలవులు ముగిసి మూడు రోజులైనా... కానరానీ హాస్టల్లో వసతి * ప్రతిరోజు ఇంటి నుంచే విద్యార్థులు తరగతులకు హాజరు * ఎవరైనా ఎందుకు తెరవలేదని అడిగితే పిల్లలు రాలేదన్న సిబ్బంది సమాధానం * డీబీసీడబ్ల్యూవోకు తెలిసినా ఎందుకో మౌనం





**శ్రీకాకుళం, అక్టోబరు8 (వార్త):** దసరా సెలవులు ముగిసినప్పటికీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహం ఇంకా తెరవలేదు. సిబ్బంది వచ్చి ఉదయం పూట హాస్టల్‌లో ఉండి, రాత్రయితే తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోతున్నారు. హాస్టల్ తెరవకపోవడంతో ఇంటి నుంచే తరగతులకు హాజరవుతున్నారు. హాస్టల్ ఎందుకు తెరవలేదని ఎవరైనా సిబ్బందిని అడిగితే ఇంకా పిల్లలు రాలేదని, మేమేం చేస్తామని సిబ్బంది చెబుతుండడం గమనార్హం. హాస్టల్‌కు విద్యార్థినులు వచ్చేలా హాస్టల్ వార్డెన్ కనీస చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. - వాస్తవానికి పిల్లలు వస్తామని ఫోను చేస్తే.. వచ్చిన భోజనాలు ఉండవు, ఎవరూ రాలేదు. నువ్వు ఒక్కదానివే ఉండగలవా అనే సమాధానాలు సిబ్బంది నుంచి రావడంతో విద్యార్థినులు కాలేజీకి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లిపోతున్నారు. ఇవన్నీ జిల్లా అధికారిని డిబిసిడబ్ల్యూవోకు తెలిసినప్పటికీ.. ఆమెకు అందాల్సినవి అందుతుండడంతో కనీసం కన్నెత్తి చూడడం లేదన్న గుసగుసలు విద్యార్థినులు, సిబ్బంది నుంచి వినిపిస్తోంది. ఇదే తరహాలో శ్రీకాకుళం నగరంలో పీఎస్ఎన్ఎం స్కూలుకు ఎదురుగా బీసీ -1, సాయిబుల తోటలో ఉన్న బీసీ - 2 హాస్టల్‌లోనూ ఉంది. ఎవరైనా అడిగితే... మాకేంటి మా వెనక జిల్లా అధికారినే ఉన్నారు... ఏ ఫిర్యాదు ఐనా ఆమె వద్దకే వెళ్లాలి. మాకు ఎవరేం చేయలేరు.. అంటూ బీరాలు పలుకుతున్నారు. విద్యార్థినుల సంక్షేమాన్ని చూడాల్సిన సంక్షేమాధికారులు.. తమ సొంత సంక్షేమాన్ని మాత్రమే చూసుకుంటున్నారన్న విమర్శలూ లేకపోలేదు. ఇటీవల ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి బీసీ-4 హాస్టల్ కి వెళ్తే..... ఆ సమయంలో వార్డెన్ అనురాధ అందుబాటులో లేరు. మేనేజ్ చేయడానికి ఆమె స్థానంలోకి కాలేజీ గర్ల్స్ హాస్టల్-2 వార్డెన్ చంద్రకళ హాజరై మేనేజ్ చేశారట. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి బీసీ హాస్టల్స్‌ను తెరిచేలా చూడాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

* ఉద్దానంలో ఎయిర్ పోర్టు నిర్మాణం చేయవద్దు * మాజీ మంత్రి ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి * పోలీసు ఆంక్షల మధ్య ఎయిర్పోర్ట్ వ్యతిరేక సభ హాజరైన వడ్డే, మహదేవ్ * పోలీసులతో రైతులు, ప్రజా సంఘాల నాయకులు వాగ్వాదం

# పచ్చని ఉద్దానంలో.. కార్గో ఎయిర్‌పోర్టుతో.. విధ్వంసం

**మందస, అక్టోబరు 8(వార్త):** కోన సీమను తలపించే పచ్చని ఉద్దానంలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం చేపట్టవద్దని పార్లమెంటు మాజీ సభ్యుడు, మాజీ రాష్ట్ర మంత్రి వడ్డే శోభనాదేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోలీసుల ఆంక్షల మధ్య మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన మీలగంగువాడలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ వడ్డే శోభనాదేశ్వరరావు ఛైర్మన్‌గా నిర్వహిస్తున్న పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కొమర వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో శోభనాదేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు ఘనమైన పోరాట చరిత్ర ఉందని, ఇక్కడ ప్రజలు విశ్వాసంగా ఉంటారన్నారు. ఇక్కడ కార్గో పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తే ప్రజల నుండి అంతే స్థాయిలో ప్రతిఘటన ఉంటుందని ఆయన తెలిపారు. ఎయిర్పోర్ట్‌కి ఇలాంటి ప్రాంతం సెలెక్ట్ చేసుకోవడం సరైనది కాదన్నారు. ఈ పచ్చని ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్టు ప్రతిపాదన వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. జిఎంఆర్‌కు కట్టబెట్టడానికి ఎయిర్పోర్టు పేరుతో వందలాది ఎకరాల భూములు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ మీకు అండగా కోర్టులో న్యాయ పోరాటం కూడా చేస్తామని ఆయన తెలిపారు. పాదయాత్ర సమన్వయ కర్త మహదేవ్ మాట్లాడుతూ పోలీసు నిర్బంధంపైన హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేస్తామని



ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక కన్వీనర్ మహదేవ్ అన్నారు. న్యాయస్థానంలో లీగల్ పోరాటాలు చేస్తామని రైతు ఆమోదం లేకుండా ఒక సెంటు భూమిని కూడా తీసుకునే హక్కు ఎవరికీ లేదని, ఐదు లక్షల ఉద్యోగాలు వస్తాయన కేంద్ర మంత్రి మాట్లాడ్డం విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రికి బహిరంగంగా సవాల్ చేస్తున్నామన్నారు. ఎన్ని ఉద్యోగాలు వస్తాయో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ యం.యల్. న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, లిబరేషన్ నాయకుడు మద్దెల రామారావు, రైతు సంఘం నాయకుడు డి.హరినాథ్, ఏఐకేఎంఎస్ నాయకుడు వంకల మాధవరావు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేశు, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, సామాజిక కార్యకర్త పోతనపల్లి అరుణ, ప్రజా కళామండలి రాష్ట్ర నాయకుడు నీలకంఠం, పికేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.ధర్మారావు , పోరాట కమిటి కార్యదర్శి జోగి అప్పారావు, రాంపురం సర్పంచ్ ధర్మారావు,డా.వై.యస్.ఆర్. ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్, కమిటీ నాయకులు నల్ల పరుశురాం, చిత్త గున్నయ్య, దున్న హరికృష్ణ, గుంటు రామస్వామి, బడే సాంబమూర్తి, మర్ల సంతోస్, దాసరి మోహనరావు, గుంటు లోకనాథం, తిమ్మల జీవన్, లండ రామస్వామి, బాధిత మహిళలు, యువకులు పాల్గొని మాట్లాడారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక







# ఫరీదుపేటలో పోలీస్ గస్తీ



**✻ గౌరీ పౌర్ణమి వేడుకలు సందర్భంగా గొడవలు జరగకుండా బందోబస్తు**

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 8 (వార్త):** ఫరీదుపేట గ్రామంలో గౌరీ పౌర్ణమి వేడుకలు సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, గొడవలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ గ్రామంలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ముందుస్తు గ్రామంలో పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేశారు. సుమారు వంద మందికిపైగా పోలీసులను గ్రామంలో గస్తీ నిర్వహించారు. గొడవలు జరుగకుండా డ్రోన్లను సైతం వినియోగించారు. పేకాట, అడ్డపిక్కా, లాటరీ, బాల్ గేమ్, డీజే సౌండ్‌లకు అనుమతిఇవ్వలేదు. రెండు రోజుల కిందట గ్రామానికి చెందిన పెద్దమనుషులను, రాజకీయ పార్టీల ప్రతినిధులను పిలిపించి ఎస్పీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఫరీదుపేటలో గౌరీపౌర్ణమి వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.











# చిన్నారులకు వ్యాక్షిన్‌లో నిర్లక్ష్యం

**✻ అవగాహన కల్పించడంలో కొంతమంది ఆశలు విఫలం ✻ నౌపడ పీహెచ్‌సీలో సిబ్బంది ఇష్టారాజ్యం✻ ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారులు**

**సంతబొమ్మాళి, అక్టోబరు 8 (వార్త):** మండలంలో నౌపడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్‌లపై వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ కింద వ్యాక్సిన్ వేసే ప్రక్రియ మరి నిర్లక్ష్యంగా సాగుతోంది. వ్యాక్సిన్ చేయాల్సిన సమయానికి చిన్నారులకు వేయకుండా వేరేవేరే చోట్లకి రమ్మంటూ తిప్పుతున్నారని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఏమైనా ప్రశ్నిస్తే కొంతమంది ఆశలు దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు తెలుపుతున్నారు. చిన్నపిల్లలకు సరైన సమయంలో వ్యాక్సిన్లు వేయించలేక, అదే విధంగా ప్రయాణ భారం కూడా తల్లిదండ్రుల పై ఇబ్బంది పడేలా గురి చేస్తున్నారు. అనుకున్న సమయానికి వ్యాక్సిన్ సెంటర్లు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లినప్పటికీ అక్కడ వ్యాక్సిన్లు వేయకపోవడతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పిహెచ్ఎన్ఈవోల వద్ద ప్రస్తావించగా గత కొద్ది రోజుల క్రితం ఏఎన్ఎం, ఆశలకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన



కల్పించామని, వ్యాక్సిన్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని సూచించామని, కొంతమంది ఆశలపై వచ్చిన ఫిర్యాదు మేరకు వైద్యాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. వ్యాక్సిన్ ప్రక్రియపై తల్లిదండ్రులకు ఇంటి వద్దకు వెళ్లి వైద్య సిబ్బంది ఆశలు అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ ఫోన్ లో తూతూ మంత్రంగా సమాచారం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం సీతానగరం అంగన్వాడి కేంద్రంలో జరిగిన వ్యాక్సిన్ ప్రక్రియకు నౌపడ గ్రామానికి చెందిన గుడియా బిన్ను, రాయల గోపి, జమ్మా అరుణా, బొంగు మాధవి ల పిల్లలకు వ్యాక్సిన్ వేశారని, నౌపడలో వ్యాక్సిన్ వేయకుండా వ్యాక్సిన్ వేసేటప్పుడు సమాచారం ఇవ్వకుండా సంబంధిత ఆశ కార్యకర్త నిర్లక్ష్యం వహించిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు సిబ్బంది నిర్లక్ష్యంతో మరోవైపు సకాలంలో వ్యాక్సిన్లు అందకపోవడంతో చిన్నపిల్లలకు టీకాలు వేయించలేకపోతున్నారు. చిన్నపిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియపై జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కొంతమంది ఆశలకు ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి స్పందించి చిన్నపిల్లల వ్యాక్సిన్ పంపిణీ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## దేశ రక్షణలో దివ్యకీర్తి - ప్రజాసేవలో దృఢ సంకల్పం


**-వాయుసేన వీరులకు**

**మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు**

**కోటబొమ్మాళి, అక్టోబరు 8(వార్త):** దేశ రక్షణలో అగ్రగామిగా నిలుస్తూ, విపత్తుల సమయంలోనూ ప్రజలకు అండగా సేవలందిస్తున్న భారత వాయుసేన సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు భారత వైమానిక దళ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయనయ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వాయుసేన సిబ్బంది దేశ గౌరవానికి ప్రతీకలని, వారి త్యాగం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు.

### ఘనంగా శ్రీకూర్మం ఆలయ..

# ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



**శ్రీకాకుళం, అక్టోబరు 8(వార్త):** శ్రీ కూర్మనాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం బుధవారం ఘనంగా జరిగింది. తొలుత ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు వ్యవస్థాపక కుటుంబ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కైబాడి కుసుమ కుమారి, పళ్ళ పెంటయ్య, గొండు శ్రీనివాసరావు, అందవరపు మునీక, అరవెల్లి శ్వేతాబిందు, తన్ని సూరిబాబు, మళ్ల కళ్యాణ చక్రవర్తి, జమ్ము లక్ష్మి శ్రీకూర్మనాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభ్యులను సత్కరించారు. గుంట్రెడ్డి సంయుక్త అందుబాటులో లేనందు వలన ప్రమాణ స్వీకారం చేయలేదు. ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ చట్ట రీత్యా ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చట్టాలను గౌరవించాలన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రధాన అర్చకులు ఉంటారని తెలిపారు. ట్రస్ట్ బోర్డు నియమించిన సభ్యులు దేవునికి బాధ్యతతో ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాలని చెప్పారు. చట్టరీత్యా సమయానికి సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆలయాలు 105 ఉండటం వలన అన్ని సమావేశాలు నిర్వహించలేమని, ట్రస్ట్ బోర్డు అన్ని సమావేశాలు సింహాచలం లేదా విజయనగరం ఏర్పాటుకు అందరి ఆమోదం కావాలన్నారు. ఆలయ అభివృద్ధి కోసం పనిచేస్తూ హిందూ మతాన్ని కాపాడుకుందామన్నారు. దేవుని సేవ చేసే అవకాశం మనందరి కి వచ్చిందని దేవుని సేవలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ విజయనగరం సాంస్కృతిక, సంప్రదాయాలకు నిలయమన్నారు. మాన్సాస్ ట్రస్ట్ లో విద్య, సంగీత కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ ప్రాంతం ప్రజలు ఎందరో మాన్సాస్ ట్రస్ట్ లో చదువుకొని ఉన్నత పదవులలో ఉన్నట్లు చెప్పారు. సభ్యులందరిని అభినందిస్తూ అందరూ బాధ్యతతో పని చేసుకోవాలని చెప్పారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో పుష్కరిణి అభివృద్ధికి ఇండిగో సంస్థ నుంచి పది కోట్ల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ దేవస్థానంలో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారంటే దేవుడు ఏర్పాటు చేసిన సభ్యులుగా భావించాలన్నారు. సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయనగరం శాసన సభ్యులు పూసపాటి అతిథి మాట్లాడుతూ బాధ్యతగా ప్రమాణ స్వీకారం చేశారని, అందరు సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేవుని సేవ చేయాలని కోరారు. ఆలయం కార్యనిర్వాహక అధికారి కోట నరసింహనాయుడు ఆలయంను సంబంధించి రాబడి, ఖర్చులు, ఆస్తుల వివరాలను సభ్యులకు తెలియజేశారు. సింహాచలంలో ఉన్న శ్రీకూర్మనాథ స్వామి వారి దేవస్థానంనకు సంబంధించి బంగారాన్ని ఛైర్మన్, శాసన సభ్యులు సహకారంతో తీసుకొని శ్రీకూర్మనాథ స్వామి వారికి ధరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, శ్రీకూర్మనాథ స్వామి వారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి కోట నరసింహనాయుడు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్, ఎస్పీ



**టెక్కలి, అక్టోబరు 8(వార్త):** మెళియాపుట్టి మండలం గంగరాజపురంలోని ఓ గ్రానైట్ క్వారీ వద్ద పిడుగుపాటుకు గురైన బాధితులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా పోలీస్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మహేశ్వర రెడ్డి తో కలిసి బుధవారం పరామర్శించారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి సంఘటన జరిగిన విషయాలను అడిగితెలుసుకున్నారు. కూలి పనులు చేస్తూ పిడుగుపాటుకు గురై షాక్ నుండి బయటపడిన తీరును జిల్లా కలెక్టర్ కు బాధితులు వివరించారు. ఇటువంటి దుర్ఘటన జరగడం దిగ్భ్రాంతి చెందానని, విచారకరమని అన్నారు . చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అత్యవసరమైన పరిస్థితిలో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించాలని వైద్యులను సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, త్వరలో కోలుకునే విధంగా వైద్య సేవలు అందిస్తామని, అధైర్య పడవద్దు అని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగళవారం సాయంత్రం పిడుగుపాటు ప్రమాదంలో ముగ్గురు గ్రానైట్ కార్మికులు మృతి చెందిన విషయము విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కార్మికులు చనిపోగా, జిల్లా ఆస్పత్రిలో నలుగురు క్యాజువల్టీ వార్డులో చికిత్స పొందుతున్నారన్నారు. మరొకర పరిస్థితి విషమంగా ఉండటంతో మెడికవర్ హాస్పిటల్ కి తరలించామని తెలిపారు. ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. బాధితులకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సదుపాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మెళియాపుట్టి మండలం ప్రాంతంలో ఎక్కువ పిడుగుపాటు ప్రమాదాలు జరుగుతున్నందున శాస్త్రీయంగా నివారణకు కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులకు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో సహాయ సహకారాన్ని అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పిడుగుపాటుకు గురై మృతిచెందిన కార్మికుల మృతదేహాలను పోస్టుమార్టం గదిలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని సహాయ కలెక్టర్ దొనక పృథ్విరాజ్, ఆసుపత్రి సూపరిండెంట్ సూర్యా రావు , వైద్యులు ఇందూ సింహా, లక్ష్మణరావు, ఫోరెన్సిక్ మురళీ, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# 3.110 కేజీల గంజాయితో కర్ణాటక వాసి అరెస్టు



**పలాస, అక్టోబరు 8(వార్త):**అక్రముగా తరలిస్తున్న 3.110 గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని కర్ణాటక వాసిని అరెస్ట్ చేసినట్లా కాశీబుగ్గ సీఐ పి సూర్యనారాయణ వెల్లడించారు. బుధవారం మీడియా ముందు ప్రవేశ పెడుతూ మాట్లాడారు. కర్ణాటక కు చెందిన సాకత్ అలీ, ఒడిశా కిందిన అజయ్ కుమార్ బెహరా, మహమ్మద్ పర్వాజ్ నుంచి గంజాయి కొనుగోలు చేసి బస్సులో పలాస తరలించారు. కర్ణాటక రాష్ట్రంనకు చెందిన సాకేత్ ఆలీ%ఓ% మహమ్మద్ పర్వాజ్ లు చిన్నప్పటి నుండి స్నేహితులు, వారిద్దరికీ సుమారు 15 సంత్సరాల నుండి సిగిరెట్ త్రాగే అలవాటు ఉన్నట్లు, దానిలో భాగంగా అప్పుడప్పుడు గంజాయి అజయ్ కుమార్ బెహరా ఎవరైనా అమ్మితే కొనుక్కొని, సిగిరెట్ తో కాల్చి మత్తు పొందినట్టు, గతంలో సాకేత్ అలీ టూర్ కు వెళ్ళినపుడు ఒడిశా రాష్ట్రంనకు కు చెందిన అజయ్ కుమార్ బెహరా వారికి పరిచయం ఏర్పడింది. ఒడిశాలో తన యొక్క గ్రామ పరిసర అడవులలో గంజాయిని పండిస్తున్నట్లు, దానిని అజయ్ కుమార్ ప్యాకింగ్ చేసి సాకేత్ అలీకు తెచ్చి ఇస్తే, కేజీకు 5000/రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పాడు ఇస్తామని చెప్పాడు. ఆ విధంగా పలుమార్లు గంజాయిని అజయ్ కుమార్ బెహరా నుంచి సాకేత్ ఆలీ వద్ద గంజాయి కొని మహమ్మద్ పర్వాజ్ 5 కేజీల %=ం%. 7000 రూపాయలకు కొనుగోలు చేసి గంజాయిని ఒక బాగ్ లో పెట్టుకొని బెరంపూర్ నుండి కర్ణాటక లోని తరలించే ప్రయత్నంలో బరంపూర్ నుండి బస్ లో పలాస తీసుకోని వచ్చి, అక్కడ నుండి పలాస రైల్వే స్టేషను నడుచుకొని వస్తుండగా, ఒక బ్యాగ్ తో 03.110 %ఖస్త్రం% గంజాయితో పోలీస్ వారికి పట్టుబడినాడు, ఈ పలాస రైల్వే స్టేషన్ కు నడిచి వెళుతుండగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కాశీబుగ్గ ఎస్ఐ జి నరసింహమూర్తి ఫిర్యాదు మేరకు అదుపులో తీసుకున్నామని కాశీబుగ్గ సీఐ చెప్పారు. వీరిపై పి డి యాక్ట్ నమోద చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



## మృతుల కుటుంబాలకు రాజేశ్ పరామర్శ

**ఇచ్ఛాపురం, అక్టోబరు 8(వార్త):** జనపార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ళ రాజేష్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. మున్సిపాలిటీ పరిధి బెల్లు పడ 13వార్డు జన సైనికుడు నీలాపు శివ మరియు సంత పేట 17 వ వార్డు ఇంచార్జి కర్రి నాగరాజులు ఇటీవలి మృతి చెందారు. ఆ కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అలాగే అన్ని విధాలుగా పార్టీ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ఇంచార్జి రోకల్ల భాస్కర్ రావు, ఇచ్ఛాపురం మండల నాయకులు చీకటి కృష్ణయ్య, కర్రి కృష్ణవేణి, కర్రీ జగదీష్ కర్రీ నాని, కర్రి మోహన రావు , సాడి దుర్యోధన, ఆసి శివ, బుడ్డెపు రాజు, తిప్పన కూర్మారావు, కవిటి మండల నాయకులు బైపల్లి దాలయ్య మాస్టర్, సోంపేట మండల నాయకులు పెద్దింటి రవీంద్ర వర్ధన్, గుజ్జల శంకర్, కంచిలి మండల నాయకులు శాంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు శ్రీదేవి సేవలు అమోఘం



**మందస, అక్టోబరు 8(వార్త):** మందస మండలంలోని చీపి పంచాయితీ బొందికారి మారుమూల గిరిజన గ్రామంలో శ్రీదేవి ఉపాధ్యాయినిగా 2017వ సంవత్సరంలో గ్రామంలో చేరి విద్యార్థుల భవితకు బాటలు వేశారని ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు సవర జగన్ అన్నారు. పాఠశాల అభివృద్ధిలో తనదైన ముద్రను వేసి నేటికీ సుమారుగా 90కి పైగా విద్యార్థులతో కళగా మార్చిన శ్రీదేవి సేవలు ఆమోఘమన్నారు. బదిలీపై వెళ్తున్నందుకు ఆమె సేవలను గుర్తు చేస్తూ వక్తలు, గ్రామస్తులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని శ్రీదేవిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్ కోదండరావు, రామదాసు, దన్ను, కడంజి, త్రినాథు, పాపారావు, బాలకృష్ణ, మిన్ను, ఢిల్లీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి సీదిరి పరామర్శ



**మందస, అక్టోబరు 8(వార్త):** మందస మండలంలోని హంసరాలి పంచాయతీ సవరచినటుబ్బురు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇంటి గోడ కూలి సవర చినబుదియా, రూపమ్మ దంపతులు మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సవరచినటుబ్బురు గ్రామానికి వెళ్ళి, మృతుల కుటుంబాన్ని పరామర్శించారు. సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. పార్టీ అండ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు.

## జిఎస్టిపై డిగ్రీ విద్యార్థులకు పోటీలు

**ఇచ్ఛాపురం, అక్టోబరు 8(వార్త):**రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టి 2.0పై అవగాహన సదస్సు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. జిఎస్టితో కలిగే ప్రయోజనాలు, వస్తువులపై ఏవిధంగా టాక్స్‌లు తగ్గింది, కొత్త స్లాబ్ విధానాలపై అవగాహన కల్పించారు. బాలికల జూనియర్ కళాశాలలో వ్రకుత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శివకుమార్, కామర్స్ అధ్యాపకులు ఈశ్వరరావు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బాధ్యతలు స్వీకరించిన ఏడీఆర్ఎం కుందు



**పలాస, అక్టోబరు 8(వార్త):** వాల్తేర్ డివిజన్ ఏడీఆర్ఎంగా కుందు రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కాలంలోనే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గా విజయవాడ డివిజన్ నుంచి పదోన్నతి పొందిన రామారావు బుధవారం ఏడిఆర్ఎంగా సంపూర్ణ బాధ్యతలు స్వీకరించారు. తన తల్లి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి చంద్రావతి, కుటుంబ సభ్యులు ఆశీస్సులు తీసుకొని బాధ్యతలు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని రామారావు తెలిపారు. రామారావు స్వగ్రామం సోంపేట ఎర్ర ముఖం గ్రామంలో యువత మహిళలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున అభినందించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ ఇండియన్ రైల్వే అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు.



## అశోక్ గజపతిరాజుకు ఘన స్వాగతం

**శ్రీకాకుళం, అక్టోబరు 8(వార్త):** గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజుకు శ్రీకూర్మంలో ఘన స్వాగతం పలికారు. శ్రీకూర్మనాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన ఆయనకు బుధవారం ఘన స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, తదితరులు ఉన్నారు. గోవా గవర్నర్ వెంట విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యులు పూసపాటి అతిథి ఉన్నారు. శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించుకుని వేద పండితులు ఆశీర్వచనాలు అందుకున్నారు.

## ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం



**పలాస, అక్టోబరు 8(వార్త):** ప్రతీ ఏడాది సెప్టెంబర్ 29వ తేదీన ప్రపంచ గుండె దినోత్సవం జరుపుకుంటారు. ఈ ఏడాది ఆ రోజు దసరా సెలవుల్లో రావడంతో, శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామక్రిష్ణపురం బుధవారం జరిపారు. ఈ సందర్భంగా ప్రజలలో గుండె సంబంధించిన వ్యాధులు బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గుర్చి సో ల్గాన్స్ తో కూడిన, ప్లే కార్డ్ లు ప్రదర్శిస్తు 300మందితో పురవీధుల్లో మెగార్యాలీ నిర్వహిస్తూ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చేయాల్సిన యోగా గుర్చి, తీసుకోవాల్సిన డైట్ గుర్చి సోదాహారణముతో కూడిన చిన్న చిన్న సందేశాలను ప్రజలకు అర్థమైన రీతిలో చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, ఉపాధ్యాయులు సూర్యతేజ, అనుదీప్, లావణ్యకృష్ణ, దాలేటి, ప్రవీణ, వార్డెన్స్ చంద్రశేఖర్, పురుషోత్తం,మౌనిక, అనిత, మమతా. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నరు.

## అక్రమంగా రవాణా చేస్తున్న 6 గేదెల పట్టివేత



**కోటబొమ్మాళి, అక్టోబరు 8(వార్త):** జర్జంగి గ్రామ సమీపంలో బుధవారం మహేంద్ర బలోరా వ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న 6 గేదెలను పట్టుకొని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై వి. సత్యన్నారాయణ తెలిపారు. ఆక్రమం గా పశువులు తరలిస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక పోలీసులు జర్జంగి గ్రామ సమీపంలో వ్యాన్‌ను పట్టుకొని తనిఖీలు చేయగా, అందులో 6 గేదెలను ఎటువంటి అనుమతి లేకుండా కంచిలి మండలం బురగాం గ్రామానికి చెందిన మదు హరికృష్ణ, గేదెల కుమార్లు తరలించటంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా మంగళవారం కంచిలి సంతలో గేదెలు కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నామని, మూడేళ్లుగా వేర్వేరు ప్రాం తాల్లో పశువులు కొనగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నామని, మాపై కంచిలి, కాశీబుగ్గ, నరసన్నపేట, బారువ, ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని చెప్పారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు వారిరువురుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

## బోరుభద్రలో పారిశుధ్య పనులు

**సంతబొమ్మాళి, అక్టోబరు 8(వార్త):** బోరుభద్ర లో పారిశుద్ధ్య పనులు ను టెక్కలి డివిల్ పిఓ ఐ వి రమణ బుధవారం పరిశీలించారు. ఆదివారం బోరుభద్రలో సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. దింతో బుధవారం న గ్రామంలో కాలువలో చెత్త చెదారం తొలిగించే పనులు చేపట్టారు. పనులు పరిశీలించిన డి ఎల్ పి ఓ గ్రామంలో ప్రజలు పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.



# మాజీ మంత్రి వడ్డే దృష్టికి వంశధార సమస్య

**-హరిపురంలో మార్పునకు నివాళులర్పించిన నాయకులు**



**మందస, అక్టోబరు 8(వార్త):** మాజీ మంత్రి, రైతు సంఘ నాయకుడైన వడ్డే శోభనాద్రీశ్వరరావు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మాజీ సలహాదారుడైన యరాసూరి మహాదేవ్ పలాస డివిజన్ వంశధార జల సాధన కమిటి నాయకులు కలసి, సమస్యలను వివరించారు. అదేవిధంగా మందస మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంథాలయంలో వినతిపత్రం అందజేశారు. వంశధార కాలువను ఇచ్ఛాపురం వరకు పొడిగించి మా భూములకు సాగు నీరు అందించడానికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. గత కొన్నేండ్లుగా వర్షాబావం, శాశ్వత నీటి వనరులు లేనందున మా ప్రాంతములో సరిగా పంటలు పండక, పెట్టుబడులు రాక అప్పుల పాలై ఎక్కువగా వలసలు పోవడం జరుగుతున్నదన్నారు. సుమారు 15కిలోమీటర్ల దూరంలో(పలాస నుండి కిడిసింగి వరకు) వంశధార కాలువ నుండి సాగునీరు సరఫరా అవుతోందని, ఆ కాలువ మా ప్రాంతంలో పలాస మండలంలోని బొడ్డపాడు సమీపంలో గల వేపాడు చెరువు నుండి(మీదుగా) ఉద్దానం వైపున్న జంతిబందను, పల్లపు వైపు గల సంకుజోడు, దామోదర్ సాగర్ లను మినీ రిజర్వాయర్లుగా మార్చి అనుసందానం చేస్తే, వజ్రపుకొత్తూరు మండలంలో పంచాయితీలకు పలాస మండలంలలో 6-8 పంచాయితీలకు, మందస మండలంలో 25పంచాయితీలకు, ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని సోంపేట మండలంలో 5పంచాయితీలకు సాగునీరు అందుతుందన్నారు. సుమారు 50వేల ఎకరాలకు వరదలు వచినప్పుడైనా నీరు అందిస్తే ఒక్కపంటైనా గ్యారెంటీగా పండుతుందని ఆశిస్తున్నామన్నారు. రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించి వంశదార నీటిని మా భూములకు అందించేలా చేయాలన్నారు. ఈ సందర్భంగా అమరజీవి మార్పు పద్మనాభం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మార్పు గ్రంథాలయంలో వంశధార సాగునీరు సాధన కమిటీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో వంశధార సాగునీరు సాధన కమిటీ అధ్యక్షుడు మార్పు మన్మధరావు, ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకటరావు, నల్ల హడ్డి, మట్ట ఖగేశ్వరరావు, ఉగ్రిపిల్లి సోమనాదం, కొవ్వూరు దశరధి, నర్సింగ్ నాథ్ సాబ్‌తో తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



**పలాస, అక్టోబరు 8(వార్త):** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పలాస ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు అన్నారు. బుధవారం పలాస శ్రీ విద్యా వాహిని డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి ఎంటర్ప్రెన్యూర్షిప్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువతుల్లో పారిశ్రామిక సృజనాత్మకతను వెలికి తీసి వారికి నైపుణ్యాన్ని జోడించి యువతీ యువకులు పారిశ్రామికవేలుగా మారితే చాలావరకు నిరుద్యోగ సమస్య నుండి అనేకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటలోనూ ఆర్థిక స్వాలంబం పొందుటలోను స్వదేశీ ఉత్పత్తులను వినియోగించుటలో రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధి సాధించుటలోనూ దోహదపడుతుంది కనుక ప్రతి కుటుంబంలో నుండి ఒక వ్యాపారవేత్తను లుగా మారడం చాలా శుభపరిణామాలని తెలియజేశారు యువతలో ఉన్నటువంటి భయము పిరికితనము అభద్రతాభావాలను తొలగించుకొని ముందుకు రావాలని కోరారు. ఎంఎస్ ఎం ఇ ర్యాంపు ద్వారా థ్రెడ్జి ఐటి వారు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క యువతి యువకులు నియోజవర్గంలో వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారికి మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంచార్జ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ యొక్క ఎంటర్ప్రెనిది స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోసం విద్యావాహని డిగ్రీ కళాశాల ఎంపిక చేయబడునులో ఈ నైపుణ్యత శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పారిశ్రామిక వ్యాప్తులుగా పారిశ్రామికవేత్తలుగా తయారు కావడానికి ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. విద్యార్థిని విద్యార్థుల యొక్క నైపుణ్యతను తెలియజేసేటటువంటి ప్రదర్శించడం ఆసక్తికరంగా ఉందని చెప్పారు. ప్రాజెక్ట్ చాట్స్‌ని వాళ్ళు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో థ్రెడ్జిఐటి ప్రాజెక్ట్ ఇన్చార్జ్ అరుణ్ కుమార్, కాలేజీ డైరెక్టర్ కరస్పాండెంట్ పి తిరుమల రావు, ఏవో డైరెక్టర్ పి సంధ్యారాణి, ప్రిన్సిపల్ ఆయుధం గిరిబాబు, వైస్ ప్రిన్సిపాల్ కగేశ్వరరావు , థ్రెడ్జి టీం ఏ రాజు , ఎలియో పవన్, శిక్షకుడు మధు, విద్యార్థులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.జి.యు.కె.టి (ఐఐఐటి) శ్రీకాకుళానికి అరుదైన గౌరవం

**-ఐబీఎం క్వాంటం ఫాల్ ఫెస్ట్ 2025కు ఎంపిక**



**శ్రీకాకుళం, అక్టోబరు 8(వార్త):** ప్రపంచవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో జరిగే ఐబీఎం క్వాంటం కిస్కిట్ ఫాల్ ఫెస్ట్ 2025 కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో ఏకైక సంస్థగా ఆర్.జి.యు.కె.టి (ఐఐఐటి) శ్రీకాకుళం ప్రత్యేకంగా ఎంపికైంది. ప్రపంచవ్యాప్తంగా వందలాది విశ్వవిద్యాలయాలు పోటీ పడగా, కేవలం 55 విశ్వవిద్యాలయాలు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎంపిక య్యాయి. ఈ క్రమంలో, భారత్ నుండి ఎంపికైన 10 సంస్థలలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.జి.యు.కె.టి (ఐఐఐటి) ఒక్కటే చోటు దక్కించుకోవడం రాష్ట్ర విద్యారంగానికి గర్వకారణం. మొత్తం 600 దరఖాస్తులలో ఈ అవకాశం దక్కించుకోవడానికి కారణం, ఆర్.జి.యు.కె.టి విద్యార్థులు కాతం నిఖిల్ తేజ, కాసిం వాలి దూదేకుల, ప్రవీణ్ కుమార్ చెరుకూరి, జాన్ బాబు చదువుల, గుణశ్రీ కిమ్మిడి సమర్పించిన ప్రజెంటేషన్. వారి ప్రతిభను గుర్తించి ఐబీఎం క్వాంటం ప్రత్యేకంగా ఈ క్యాంపస్‌ను ఎంపిక చేసింది.

**నాలుగు క్యాంపస్‌లలో నిర్వహణ**

ఈ క్విస్కిట్ ఫాల్ ఫెస్ట్ అక్టోబర్ 21 నుంచి 27 వరకు ఆర్.జి.యు.కె.టి యొక్క నాలుగు క్యాంపస్ లలో శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలు, ఆర్.కె.వాలీలలో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా ఇందులో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో క్వాంటం కంప్యూటింగ్ అభివృద్ధి, ఈ రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన పెంచేందుకు వర్క్‌షాప్‌లు, నిపుణుల ఉపన్యాసాలు, హ్యాకథాన్‌లు నిర్వహిస్తారు. శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం ఫెస్ట్ కి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్వాంటం ఫాల్ ఫెస్ట్ అనేది యువతకు భవిష్యత్ సాంకేతికతపై నైపుణ్యాలను అందించడానికి రూపొందించబడిన ఒక ఉన్నత స్థాయి సాంకేతిక ఉత్సవం. ఇది ఆర్.జి.యు.కె.టి (ఐఐఐటి) కి గర్వకారణమైన అవకాశం మాత్రమే కాక, రాష్ట్ర విద్యా స్థాయిని ప్రపంచస్థాయిలో ప్రదర్శించే గొప్ప వేదికని అన్నారు. ఈ కార్యక్రమానికి డీన్ ఎకడమిక్స్ డాక్టర్ ఎం. శివ రామకృష్ణ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. వాసు, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ జి. రవి, డిప్యూటీ ఏవో డాక్టర్ సూరి గణేష్, వివిధ విభాగాల హెడ్‌లు, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 10న జడ్పీ స్థాయి సంఘాల సమావేశాలు

**-జడ్పీ సీఈవో సత్యనారాయణ**

**శ్రీకాకుళం, అక్టోబరు 8(వార్త):** ఈ నెల 10వ తేదీన స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించబడునని జిల్లా పరిషత్ సిఈఓ డి. సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి జిల్లా పరిషత్ నూతన సమావేశ మందిరంలో 6వ స్థాయీ సంఘ సమావేశం ఉదయం 10.30 గంటల నుంచి11.30 గంటల వరకు ఉంటుందని, 3వ స్థాయీ సంఘ సమావేశం ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు, 5వ స్థాయీ సంఘ సమావేశం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు ఉంటుందని వివరించారు. 2, 4, 1, 7వ స్థాయీ సంఘ సమావేశాలు 10వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుకులం..కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-అక్కడికక్కడే రూ. 8 లక్షల మంజూరు**

**-తీరనున్న కంచిలి గురుకుల విద్యార్థుల కష్టాలు**



**కంచిలి, అక్టోబరు 8(వార్త):** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చొరవతో కంచిలి గురుకుల విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు. కేవలం ఆకస్మిక తనిఖీకి మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల అవసరాలను గుర్తించిన వెంటనే కలెక్టర్ గంట వ్యవధిలో ఏకంగా రూ. 8 లక్షల నిధులను మంజూరు చేస్తూ వారి ఆశలకు, ఆకాంక్షలకు దన్నుగా నిలిచారు. హామీలను వెంటనే అమలు చేస్తూ ఆయన చూపిన ఆదర్శం అందరినీ ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్తో కలిసి కలెక్టర్ పుండ్కర్ కంచిలిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా అధికారులు రాకముందే ఆయన నేరుగా విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించారు.

**విద్యుత్ వ్యవస్థ మెరుగుకు రూ.5 లక్షల మంజూరు**

కలెక్టర్ మొదట డార్మెటరీలో ప్రవేశించి వసతి గృహంలోని పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా, విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటాన్ని గమనించి, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ దానిని త్వరగా సవరించేందుకు ఐదు లక్షల రూపాయలను నేరుగా మంజూరు చేశారు. తర్వాత డైనింగ్, క్లాస్‌రూమ్‌లు, ప్లే గ్రౌండ్‌లను కూడా పరిశీలించిన ఆయన, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు పెద్దపీట వేశారు. జాతీయ స్థాయి వాలీబాల్ ప్లేయర్లు పాఠశాలలో ఉన్నారని తెలుసుకున్న ఆయన వారితో కొద్దిసేపు వాలీబాల్ ఆడారు. వారికి వాలీబాల్ కోర్టు ఆధునిక హంగులతో అవసరమని భావించిన ఆయన వెంటనే రూ. 80,000 మంజూరు చేశారు. కొత్తగా బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, క్రికెట్ కిట్, ఇండోర్ ఆటల కోసం అదనంగా మరో రూ.రెండు లక్షల నిధులు కూడా వెంటనే మంజూరు చేశారు. పారిశుధ్య నిర్వహణ కోసం మరో రూ.20వేలు కలిపి మొత్తంగా, విద్యార్థుల అభ్యున్నతి కోసం రూ. 8 లక్షల నిధులను మంజూరు చేశారు.

**ఐఐటీ, నీట్ లక్ష్యాల వైపు ప్రేరణ:**

ఈ సందర్భంగా కలెక్టర్ వారి వారి తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐఐటీ, నీట్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రేరణ కల్పించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ వారి ప్రశ్నలకు సమాధానమిచ్చి ఉత్సాహపరిచారు. కలెక్టర్ చర్యల పట్ల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, ఎంపీడీవో వి తిరుమలరావు, ఎంఈఓ సప్పటి శివ రాం రాంప్రసాద్, ఎంఈఓ 2 చిట్టిబాబు, వివిధ అధికారులు,విద్యాశాఖ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.



## శాలిహుండంను సందర్శించిన అశోక్‌గజపతి

**శ్రీకాకుళం, అక్టోబరు 8(వార్త):** శాలిహుండం బుద్ధిస్టు మాన్యుమెంటును గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు సందర్శించారు. బుధవారం శ్రీకూర్మనాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన శాలిహుండంను పరిశీలించి అక్కడ ఉన్న గైడ్ బుద్ధిస్టు మాన్యుమెంటుకు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. అనంతరం అక్కడ నుండి బుద్ధిస్టు మ్యూజియంను పరిశీలించి అక్కడ ఉన్న గైడ్ గవర్నర్ కు మ్యూజియం వివరాలను తెలియజేశారు. గవర్నర్ తో పాటు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యులు గొండు శంకర్, విజయనగరం శాసన సభ్యులు పూసపాటి అతిథి, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, తహసీల్దార్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ గవాయిపై దాడి అమానుషం



**పలాస, అక్టోబరు 8(వార్త):** భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ పలాస నియోజకవర్గం లో దళిత హక్కుల పరిరక్షణ సమితి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు తెప్ప పాపారావు, కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఇటువంటి హేయమైన చర్య చేసినటువంటి అడ్వకేట్ కిషోర్ రాకేష్ లను తప్పకుండా అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఫైల్ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకటనలో తెలిపారు. ఇటువంటి ఘటనలు ఈ దేశంలో మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్రపతి, ప్రధాన మంత్రి ఈ విషయాన్ని మీ పరిగణలోకి తీసుకొని చట్ట పరమైన దర్యాప్తును జరి పించి ఈ దేశంలో తప్పు చేసినటువంటి వారిని ఎవరినైనా తృణప్రాయంగా శిక్షించే అధికారం మీకు కలదు. దీనిపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి సభ్యులు కోరారు.

## బాల్య వివాహాలు నేరం



**సీతంపేట, అక్టోబరు 8(వార్త):** ఆదివాసీ ప్రాంతాల ప్రజలకు చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కచ్చితంగా చేరాలన్న ఉద్దేశంతో న్యాయ సేవాధికార సంస్థ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు తెలిపారు. సీతంపేట దేవనపురంలో గిరిజనుల కోసం బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అందరికీ న్యాయం చేయడానికి న్యాయపరమైన అన్ని హక్కులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నల్సా సంవాద్ -అట్టడుగు వర్గాలు, దుర్బల ఆదివాసీలు సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాలను బలోపేతం చేయడం పథకం-2025పై ప్రజలకు అవగాహన కల్పించారు.

బాల్యవివాహాలు, చిన్న వయసులో గర్భధారణ వలన బాలికలు ఎదుర్కొనే అనర్థాలు వివరించారు. బాల్యవివాహం చేయించే వారెవరైనా శిక్ష తప్పదు. చిన్నతనంలోనే పెళ్లి చేయడం పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని హెచ్చరించారు. ప్రజలతో కలిసి ఇకపై బాల్యవివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేయించారు. పెళ్లి తర్వాత ఎదురయ్యే సామాజిక, ఆరోగ్య సమస్యలు, పుట్టబోయే పిల్లల పరిస్థితులపై కూడా వివరణ ఇచ్చారు. న్యాయ సంబంధిత సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ లేదా స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ వై. ఆనందరావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం. ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## సొండిపూడి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ



**మందస, అక్టోబరు 8(వార్త):** శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయి హైస్కూల్ విద్యార్థుల క్రీడా పోటీలలో సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పిట్ట రాహుల్ 17సంవత్సరాల విభాగంలో 1500మీటర్ల పరుగు పందెంలో, కాళ్ల ధర్మతేజ 14 సంవత్సరాలు విభాగంలో కబడ్డీ విజేతలుగా నిలిచారు. ఇరువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన సందర్భంలో జడ్పీహెచ్ఎస్ సొండిపూడిలో ప్రధానోపాధ్యాయుడు సుందరసాల్మన్, సిబ్బంది జ్ఞాపికలతో అభినందించారు. ప్రత్యేకంగా ఇందుకు కృషిచేసిన పాఠశాల పీడీ ఎస్.విజయ్ కూడా అభినందించారు. అమరావతిలో జరిగే తుది పోటీలో శ్రీకాకుళం జిల్లా తరఫున సొండిపూడి విద్యార్థులు ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వించదగిన విషయమని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


## ఘనంగా అంతర్జాతీయ డిస్లెక్సియా దినోత్సవం

**ఎల్ఎన్ పేట, అక్టోబరు 8(వార్త):** లక్ష్మీ నర్సు పేట గ్రామ మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీకాకుళం జిల్లా సక్షం, లయన్స్ క్లబ్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో " అంతర్జాతీయ డిస్లెక్సియా దినోత్సవం"ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సక్షం జిల్లా కన్వీనర్, సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రో, హెచ్.ఎం.బి.రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్.రామారావు, పి.లక్ష్మణరావు, టి.ఉపేంద్ర, విద్యార్థి -విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్.మిశ్రో మాట్లాడుతూ" డిస్లెక్సియా "అనేది ఒక లెర్నింగ్ డిఫరెన్స్‌బీఇది మేధస్సుతో సంబంధం లేనిది.సరైన గుర్తింపు,తగిన సహాయం ద్వారా ఈ డిస్లెక్సియా పిల్లలు కూడా విజయవంతమైన విద్యార్థులు, సృజనాత్మకమైన ఆలోచనాపరులుగా వారు ఎదగగలరని, కావున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి ఈ విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, దుస్తులను ఉచితంగా లయన్.డా.మిశ్రో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సిరిపురం అగాపే చర్చిపై దాడి తగదు

**మందస, అక్టోబరు 8(వార్త):** సిరిపురంలో గల ఫుల్ గాస్పల్ అగాపే చర్చిపై కొంతమంది దాడిచేశారని పలాస నియోజకవర్గం పాస్టర్స్, లీడర్లు ఆరోపించారు. ఈ మేరకు మందసలో వారుమాట్లాడుతూ ఇటీవల రాత్రి సమయంలో ఆ చర్చిపై దాడి జరిగిందని,దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు. నిందితులను పట్టుకుని, శిక్షించాలని కోరారు. సమావేశంలో రాష్ట్రక్రిస్టియన్ జనరల్ సెక్రటరీ డీవీడీవీ కుమార్(బోసుబాబు), పలాస నియోజకవర్గ అధ్యక్షుడు బిషప్ ఎస్.సుందర్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విక్టర్ జోషప్, పలాస మండల ఇన్చార్జి బి.శాంతారావు, స్థానిక సంఘకాపరి పాస్టర్ డి.సత్యం పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546